ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ రాజు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

యాచారం, మార్చి21: యువత ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడొద్దని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. మండలంలోని నజ్దిక్‌సింగారం గ్రామంలో సైబర్‌నేరాలు, దొంగ తనాల పట్ల గ్రామస్తులు, యువకులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ గేమ్స్ వ్యసనంగా మారి కుటుంబాలను వీధిన పడేస్తుందన్నారు. ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండా లని ఆయన సూచించారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్, పేకాట తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. బాలికలను ఎవ రైనా వేధింపులకు గురిచేస్తే షీటీమ్స్‌ను ఆశ్రయించాలని తెలి పారు. కార్యక్రమంలో సీఐ నందీశ్వర్‌రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవిలో మొక్కలను సంరక్షించాలి

మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, మార్చి21: వేసవిలో నర్సరీ మొక్కలను సంరక్షిం చాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నంది వనపర్తి గ్రామంలో ఉన్న నర్సరీ మొక్కలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొక్క లకు నిత్యం క్రమం తప్పకుండా నీరందించాలని ఆయన నిర్వా హకులకు సూచించారు. ప్రతి నర్సరికీ గ్రీన్ నెట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఎండిపోయిన మొక్క స్థానంలో కొత్తవి నాటి సంరక్షించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీను వాస్ ఉన్నారు.

పోస్టల్ ప్రమాద బీమాపై అవగాహన

పోస్టల్ బీమాపై అవగాహన కల్పిస్తున్న వనపర్తి పోస్టల్ సూపరింటెండెంట్ భూమన్న, మేనేజర్లు

ఆమనగల్లు, మార్చి 21 : పోస్టల్ ప్రమాద బీమాను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి పోస్టల్ సూపరింటెండెంట్ భూమన్న తెలిపారు. పోస్టల్ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న వ్యక్తిగత ప్రమాదబీమాపై శుక్రవారం పట్ట ణంలో బస్టాండ్ సమీపంలో అవగాహన కల్పించి నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు వారందరూ ఈ ప్రమాద బీమాకు అర్హులని ఆయన పేర్కొన్నారు. సంవత్సరానికి రూ.755 చెల్లిస్తే రూ.15 లక్షలు, రూ.565 చెల్లిస్తే రూ.10 లక్షలు, రూ.345లకు గానూ రూ.5 లక్షలు వ్యక్తిగత ప్రమాద బీమా నిబంధనలకు లోబడి వర్తిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు అకౌంట్ మేనేజర్లు రాజశేఖర్, మీర్ల మౌజమ్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పన్ను చెల్లించకుంటే జరిమానా తప్పదు

అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

మొయినాబాద్, మార్చి21:ఇంటి యజమానులు మార్చి చివరి నాటికి ఇంటి పన్నులు చెల్లించకుంటే ఫెనాల్టి విధిస్తామని మున్సి పల్ కమిషనర్ ఖాజామొయిజూద్దీన్ అన్నారు. శుక్రవారం అజీ జ్‌నగర్‌లోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ అధికా రులతో ఇంటి పన్నులు వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31 వరకు ఇంటి పన్ను చెల్లించకుంటే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఫెనా ల్టితో పన్నులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో నెల కొన్న సమస్యల పరిష్కారం కోసం నిధులు కావాల్సి ఉంటుం దని, ప్రధానంగా తాగునీటి సమస్య నివారణ, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణకు నిధులు కావాలని సూచిం చారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం

కామిని (ఫైల్)

చేవెళ్ల రూరల్, మార్చి 21 : చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైంది. చేవెళ్ల ఎస్సై సంతోష్‌రెడ్డి వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యంజాల మహేం దర్ భార్య కామిని(24) గృహిణి. గురు వారం మధ్యాహ్నం 2 గంటల సమ యంలో జాకెట్ కుట్టించుకొని వస్తానని ఇంట్లో చెప్పి తన రెండేళ్ల కొడుకును తీసుకొని బయటికి వెళ్లింది. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో భర్త మహేందర్ శుక్రవారం చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వృద్ధురాలి మృతి

పెద్దఅంబర్‌పేట, మార్చి21: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధి లోని అనాజ్‌పూర్ బస్టాండ్ వద్ద ఓ వృద్ధురాలు మృతిచెందింది. పోలీసులు వివరాల ప్రకారం.. గ్రామంలోని శివాలయం వద్ద ఉన్న బస్టాండ్‌లో శుక్రవారం 60 నుంచి 65 ఏండ్ల వయసున్న ఓ గుర్తు తెలియని వృద్ధురాలు అపస్మారకస్థితిలో పడి ఉండ టాన్ని స్థానికులు గమనించి 108కు సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకుని ఆమెను పరీక్షించి.. అప్పటికే మృతిచెం దినట్టు నిర్ధారించారు. ఆమె గ్రామంలో భిక్షాటన చేసే మహిళగా తెలుస్తున్నదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

తాగునీటి గోస.. తీరేదెన్నడు..

- బుడగజంగం కాలనీలో నీటి కటకట
- ఒకే నల్లాలో తలా 4 బిందెలు పట్టుకుంటున్న ప్రజలు
- సంవత్సరం నుంచి నీటి ఎద్దడి..
- అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోని వైనం
- సమస్య పరిష్కరించాలని వేడుకోలు

బుడగజంగం కాలనీలో ఒకే నల్లాలో నీరు పట్టుకుంటున్న ప్రజలు

చేవెళ్ల రూరల్, మార్చి 21 : వేసవి కాలం రావడం.. రోజురోజుకూ భూగర్భ జలాలు అడు గంటుతుండడంతో నీటి ఎద్దడి నెలకొంటున్నది. కొన్ని చోట్ల రెండు రోజులకు ఒకసారి, మరి కొన్ని చోట్ల రోజు విడిచి రోజు అది నాలుగైదు బిందెలు రావడంతో ప్రజల పడుతున్న కష్టాలు అంతా ఇంతా కావనే చెప్పాలి.

సంవత్సర కాలంగా..

చేవెళ్ల నియోజకవర్గ పరిధి శంకర్‌పల్లి మున్సిపల్ రెండో వార్డులోని గణేష్‌నగర్ బుడగజంగం కాల నీలో సంవత్సరం కాలం నుంచి సరిపడా నల్లాలు, నీరు లేక తీవ్రంగా కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇరవై ఇండ్లకు ఒకటే నల్లా..

బుడగజంగం కాలనీలో దాదాపు 200 మంది ప్రజలు నివాసముంటున్నారు. కాలనీ మొత్తం 5 నల్లాలు మాత్రమే ఉన్నాయని, ఒక 20 ఇండ్లకు మాత్రం ఒకటే నల్లా ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 50 కుటుంబాలకు ఒక నల్లా సరిపోవడం లేదని, పలు మార్లు నీరు పట్టుకుంటున్న క్రమంలో గొడవలు సైతం జరు గుతున్నాయని మహిళలు వాపోతున్నారు. రెండు రోజులకు ఒక సారి నీరు సరఫరా అవు తున్నా అవి సరిపోవడం లేదని, చెరో నాలుగు బిందెలు పట్టుకొని సరిపెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొన్నదంటున్నారు.

విన్నపించినా పట్టించుకోరు..

నీటి ఎద్దడి, నల్లాల పునరుద్ధరణపై పలు మార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నపించినా పరిష్కరిస్తామని చెప్పి దాటవేత ధోరణి ప్రదర్శి స్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

చాలా ఇబ్బందులు పడుతున్నాం..

మా కాలనీలో ఇంటిం టికీ నల్లాలు సరిపడా లేవు. ఉన్న వాటితోనే చాలిచాలని స్థితిలో సరిపె ట్టుకుంటున్నాం. రెండ్రో జులకు ఒకసారి నల్లా నీరు వస్తున్నది. గతంలో నీటి సమస్యలు ఉండేవి కావు. దాదాపు ఏడాది నుంచి నీటి సమస్య ఉత్పన్నమయింది.

- కంసమ్మ, రెండో వార్డు బుడగజంగం కాలనీ, శంకర్‌పల్లి మున్సిపాలిటీ

గతంలో ఇలా ఉండేది కాదు..

గతంలో నీటి సమస్య ఉండేది కాదు. సంవ త్సరం నుంచి ఇదే సమ స్యలు. ఎవరికి చెప్పినా ఇగ చేస్తాం.. అగ చేస్తాం అని చెప్పుడే తప్ప మా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. కొన్ని నల్లాలు తొలగించి ఇండ్లు నిర్మాణం చేసుకున్నారు. అధికారులు చొరవ తీసుకోవాలి.

- అనిల్ కుమార్, బుడగజంగం కాలనీ, శంకర్‌పల్లి మున్సిపాలిటీ

మౌలిక వసతులు కల్పించాలి

ఏపీవోకు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనూనాయక్

షాద్‌నగర్‌రూరల్, మార్చి21: ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనూనాయక్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని బూర్గుల గ్రామంలో ఉపాధిహామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూలీలకు తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. పనిదినాలను 200 రోజుల పాటు కల్పించాలని, ప్రతిరోజూ కూలి రూ.800లకు పెంచా లన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏపీవో అరుణకు వినతి పత్రం అందజేశారు. కూలీలకు జాబ్‌కార్డులను మంజూరు చేయాల న్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు లాలయ్య, పెంటయ్య, అంజయ్య, కృష్ణయ్య, యాదమ్మ, అలివేలు, పవన్, యాదయ్య పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

చేవెళ్లటౌన్, మార్చి 21: రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి స్వల్ప నిధులు కేటాయింపును నిరసిస్తూ శుక్రవారం పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి లో భాగంగా తరలివెళుతుండగా పోలీసులు నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ పీడీఎస్‌యూ సహాయ కార్య దర్శి అశోక్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు తదితరులు ఉన్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి

డీపీవోకు వినతిపత్రం అందజేస్తున్న పారిశుధ్య కార్మిక సంఘం నేతలు

కేశంపేట, మార్చి 21: ఐదు నెలలుగా పెండిం గ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరుతూ డీపీవో సురేశ్‌మోహన్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేశంపేట మండల పారిశుధ్య కార్మిక సంఘం నేతలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు రవి మాట్లా డుతూ.. ఐదు నెలలుగా వేతనాలు రాకపోవ డంతో కుటుంబ పోషణ భారంగా మారింద న్నారు. వెంటనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పారిశుధ్య కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, కార్మికులు అంజయ్య, జంగయ్య, రవి, భిక్షమయ్య, పద్మమ్మ, నర్సమ్మ, జ్యోతి, పెంటమ్మ, పారేశ, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య

సంగెంలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న జంగయ్య

కేశంపేట, మార్చి 21: ఉపాధిహామీ పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధి లోని సంగెం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలవద్దకు వెళ్లి వసతులు, బిల్లుల వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పది వారాలుగా బిల్లులు రావడంలేదన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్థానిక మండల పరిషత్ అధికారులతో ఫోన్‌లో మాట్లా డారు. 60మందికిపైగా కూలీలు పనులు చేస్తు న్నారని, ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించేలా కృషి చేయాల న్నారు. లేనిపక్షంలో ఈ నెల 24న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహేశ్, సాధిక్, మంగమ్మ, శ్రీను, నవనీత, రాజు పాల్గొన్నారు.

తొలిరోజు ప్రశాంతం

టెన్త్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారులు
బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీసులు

ఆమనగల్లులోని పరీక్ష కేంద్రంలో హాల్ టికెట్ సరిచూసుకుంటున్న విద్యార్థులు

చేవెళ్లటౌన్, మార్చి 21: పదో తరగతి పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం చేవెళ్ల మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9: 30 నుంచి 12:30గంటల వరకు కొన సాగింది. విద్యార్థులను అరగంట ముందుగానే అధి కారులు లోపలికి అనుమతించారు. చేవెళ్ల మాడల్ స్కూల్, గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్, జిల్లా పరి షత్ గర్ల్స్ హైస్కూల్, సత్య సాయి గ్రామర్ హైస్కూల్, ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 764 మంది విద్యార్థులకు ఐదుగురు గైర్హాజరు కాగా, 759మంది పరీక్షలు రాశా రని ఎంఈవో పురందాస్ తెలిపారు.

మొయినాబాద్ : మండల పరిధిలోని 1399 మంది విద్యార్థులకు గాను ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్షకు 190 మంది విద్యార్థులు హాజరయ్యారు. అజీజ్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 260 మంది, పెద్దమంగళా రంలోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ పాఠశాలలో 159 మంది, హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 175 మందికి గాను 173 మంది, చిలుకూ రులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 257 మంది, చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 168 మందికి గాను 167 మంది, కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో 190 మందికి గాను 188 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

పటిష్ట బందోబస్తు..

కడ్తాల్ : మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పది పరీక్షలు రాశారు. మొత్తం 526 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో సత్యనారాయణ, చీఫ్ సూపరింటెండెంట్‌లు చందు లాల్, ఝాన్సీలక్ష్మి, కృష్ణయ్య, డిపార్ట్‌మెంట్ అధికా రులు రాధాకృష్ణారెడ్డి, విష్ణుమూర్తి, వెంకటరమణరెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సీఐ శివప్రసాద్ ఆధ్వ ర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఆమనగల్లు : ఆమనగల్లు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సెంటర్లను ఏర్పాటు చేయగా, 537 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు మండల విద్యాధికారి పాండు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేశారు.

మంచాల: మంచాలలో మూడు సెంటర్లలో 453మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యా ధికారి రాందాస్ తెలిపారు.

కేశంపేట : మండలంలోని కేశంపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో 190మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యా ధికారి చంద్రశేఖర్ తెలిపారు. వశిష్ఠ పాఠశాలలో 178మంది, కొత్తపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో 180మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ మీర్ ఆజంఅలీతోపాటు ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంఈవో చంద్రశేఖర్ తనిఖీ చేశారు.

షాద్‌నగర్‌టౌన్ : ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద పాఠశాల పరీక్షా కేంద్రాల్లో 2361మంది గాను 2354 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, మరియారాణి ప్రైవేట్ పరీక్ష కేంద్రంలో 10మందికిగానూ ఆరుగురు విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 11మంది విద్యా ర్థులు మొదటి రోజు గైర్హాజరైనట్లు ఎంఈవో మనో హర్ తెలిపారు.

యాచారం : మండలంలోని 5పరీక్షా కేంద్రాల్లో 15పాఠశాలలకు చెందిన 898మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా, మండల కేంద్రంలోని పుడమి పాఠశాలలో ఒకరు, గున్‌గల్ ఆదర్శ పాఠశాలలోని బీ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని ఎంఈవో పాండురంగారెడ్డి తెలిపారు. గున్‌గల్ ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రాన్ని స్క్వాడ్ సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రా లను ఎంపీడీవో నరేందర్‌రెడ్డి పరిశీలించారు.

కొందుర్గు : కొందుర్గు, చౌదరిగూడ మండలాల్లో పది పరీక్షలు కొనసాగగా, కొందుర్గులోని ఏ- సెంటర్‌లో 163మంది విద్యార్థులకు 163 హాజరయ్యారు. బి- సెంటర్‌లో 162మందికి 161మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ గోపీనాథ్ తెలిపారు. చౌదరిగూడలో 259మందికి గానూ 258మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యా ధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

చేవెళ్ల రూరల్ : పదో తరగతి పరీక్షా కేంద్రాలను శంక ర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్, మున్సిపల్ కమిష నర్ యోగేశ్ పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు. శంక ర్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల, తెలం గాణ ప్రభుత్వ మాడల్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థుకు కల్పించిన వసతులను పరిశీలించారు.

చేవెళ్లటౌన్ : పట్టణ కేంద్రంలో జరుగుతున్న 10వ తర గతి పరీక్షా కేంద్రాలను చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహ సీల్దార్ కృష్ణయ్యతో కలిసి శుక్రవారం చేవెళ్లలోని మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో తనిఖీ చేయగా, సత్యసాయి గ్రామర్ హైస్కూల్, ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ కృష్ణయ్య తనిఖీ చేశారు.

షాబాద్ : మండలంలో మొత్తం 4 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. ఇందులో 747 మందికి 744 మంది హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాలను ఎంపీడీవో అపర్ణ, తహసీల్దార్ ఎండీ అన్వర్, డిప్యూటీ తహసీల్దార్ మధు సందర్శించారు.

మాడ్గుల: మండలంలోని 3 పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు 452 మంది విద్యార్థులు హాజరైనట్లు మాడ్గుల ఎంఈవో సర్దార్‌నాయక్ తెలిపారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు ఆదిబట్ల, ఇబ్రహీంపట్నం మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలల్లో ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాల్లో హాల్‌టికెట్లను పరిశీలించి అనుమతించారు.

బాధితులకు న్యాయం చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాదిగ జేఏసీ నాయకులు, రైతులు

మంచాల, మార్చి 21: దళితులపై దౌర్జన్యం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాదిగ జేఏసీ ఇబ్రహీం పట్నం నియోజక వర్గ అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 56నుంచి 61లలో 11ఎకరాల భూమిని 40సంవత్సరాల క్రితం అని రెడ్డి నర్సింహారెడ్డి వద్ద ప్రభుత్వం రూ.5వేల చొప్పున కొను గోలు చేసిందని అన్నారు. అయితే, గ్రామంలో భూమిలేని 11మంది దళితులను గుర్తించి ప్రభుత్వం బాండెడ్ లేబర్ కింద వారికి భూమిని కేటాయించిందని చెప్పారు. దళిత రైతులు 40సంవత్సరాల నుంచి ఆ భూమిని సాగుచేసుకొని బతుకుతుంటే ఇప్పుడు నర్సింహారెడ్డి కుమారులైన అనిరెడ్డి కొండల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి మీ భూములకు వెళ్లేందుకు బాట లేదంటూ దళితులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటూ మాదిగ జేఏసీ నాయకులు, రైతులు శుక్రవారం మంచాల తహసీల్దార్ ప్రసాద్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం తమకు న్యాయం చేయాలంటూ తహసీల్దార్‌ను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతులు జంగయ్య, భిక్షపతి, రాములు, పరమేశ్, సంజీవ, బుగ్గయ్య, యాతయ్య, సూర్యం, శ్రీను ఉన్నారు.

ఈ నెల 28న కొబ్బరికాయల వేలం

షాబాద్, మార్చి 21: ఈ నెల 28వ తేదీన కొమరబండ బుగ్గరామేశ్వరస్వామి దేవా లయం వద్ద కొబ్బరికాయల బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు దేవాదా యశాఖ ఈవో శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయం వద్ద కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్ముకు నేందుకు గాను రూ.5వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. వేలంపాట కాలపరిమితి జాతర రోజుల్లో ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనే వారు దేవాలయ ఆవరణలో డిపాజిట్ చేసే డబ్బులు నగదు రూపంలో చెల్లించాల న్నారు. వేలం దక్కించుకున్న వారు మొత్తం డబ్బుల్లో 50శాతం చెల్లించాల్సి ఉంటుంద న్నారు. మిగతా 50శాతం మరుసటి రోజు చెల్లించాలన్నారు.

నీటి సంపు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి

తాగునీటి సంపు నిర్మాణానికి భూమిపూజ

మాడ్గుల, మార్చి21: మండల పరిధిలోని కొల్కులపల్లి గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా 10వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ సంపు నిర్మాణానికి ఏఎంసీ మాజీ చైర్మన్ బట్టు కిషన్‌రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని రాజీవ్‌న గర్ తండా, బంజారాహిల్స్ కాలనీలకు నీటి సరఫరా చేస్తామని చెప్పారు. కొల్కులపల్లి గ్రామంలో నీటి సమస్య తీరుతుందన్నారు. ఈ సంపు నిర్మాణానికి రూ. 8లక్షలు మంజూ రైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

గోడను ఢీ కొట్టిన బైకు..

ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

ఆదిబట్ల, మార్చి 21: అదుపు తప్పిన బైకు గోడను ఢీకొ ట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయా లైన ఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఆదిబట్ల ఎస్ఐ కె రాజు తెలిపిన వివరాల ప్రకారం తుర్క యాంజాల్‌కు చెందిన అరుణ్‌కుమార్(21), మహేం దర్(21) విద్యార్థులు. కె.ఎల్ యూనివర్సిటీలో చదువు తున్నారు. వీరు హైదరాబాద్ నుంచి రావిర్యాల వైపు తన బైకుపై వెళ్తుండగా ఏసీసీ ఫ్లాంట్ సమీపంలోకి రాగానే బైక్ అదుపు తప్పి గోడను ఢీకొట్టింది. దీంతో ఘటనా స్థలంలోనే అరుణ్‌కుమార్ మృతి చెందాడు. మరో విద్యార్థి మహేందర్‌కు తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు స్థానికులు తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన విద్యార్థి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

వరద కాల్వలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

వరద కాల్వను సర్వే చేస్తున్న అధికారులు

మొయినాబాద్,మార్చి21: సహజ సిద్ధమైన వరద కాల్వను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటా మని తహసీల్దార్ గౌతంకు మార్ హెచ్చరించారు. మున్సి పాలిటీ పరిధిలోని సురంగల్ పెద్ద చెరువులోకి వచ్చే ప్రధాన వరుద కాల్వను ఓ రియల్ వ్యాపారి కబ్జా చేసి పూడ్చి వెంచర్ చేస్తున్నాడని గ్రామ రైతులు అందించిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు స్పందించి శుక్రవారం వరద కాల్వను పరిశీలించి సర్వే చేసి వరద కాల్వ కబ్జాకు గురైనట్లుగా గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద కాల్వను కబ్జా చేసిన రియల్ వ్యాపారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వరద కాల్వను యథావిధిగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. ఆయనతో పాటు ఆర్ఐ రాజేష్, సర్వేయర్ జలజ, చైన్‌మెన్ అమర్ ఉన్నారు.

బాలికను మోసం చేసిన యువకుడి రిమాండ్

యాచారం, మార్చి21: ప్రేమ పేరుతో మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి ఇం